# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 13 ఏప్రిల్, 2026 | పేజీలు : 06


## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ఇంటర్మీడియట్ ఫలితాల్లో అల్లాదుర్గం జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 85 మందికి గాను 74 మంది విద్యార్థులు 96 ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం 107 విద్యార్థులకు గాను 66 మంది విద్యార్థులు 85 ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తుకారం తెలిపారు. సెకండ్ ఇయర్ బైపిసి 27మందికి గాను 27 మంది 100 ఉత్తీర్ణత పొందారు. అలాగే ఎంపీసీ సెకండ్ ఇయర్ 27 మంది గారు 25 మంది 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. సీఈ సీలో 20 మంది గాను 19 మంది పాసయ్యారు. అలాగే మొదటి సంవత్సరం 23 మంది విద్యార్థులకు గాను 23 మంది 100, బైపిసి 20 మంది గాను 18 మంది 90, సిఇసి 35 మంది గాను 25 మంది 72 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. సెకండ్ ఇయర్ బైపిసి లో పల్లవి 1000 మార్కులకు గాను 952 మొదటి ర్యాంకు, సౌమ్య 949 మార్కులతో ద్వితీయ స్థానం, కే.సాహితి 932 మార్కులతో తృతీయ స్థానం , ఎంపీసీలో రంశ 1000 మార్కులకు గాను 944 లతో ప్రథమ స్థానం, చందన 939 మార్కులతో ద్వితీయ స్థానం, హేమ లత సిఇసి 878 మార్కులతో ప్రథమ స్థానం, స్రవంతి 731తో ద్వితీయ స్థానం, ఫస్ట్ ఇయర్ ఎంపీసీ శాలిని 442 ప్రథమ స్థానం, పద్మావతి బైపీసీ 401 ద్వితీయ స్థానం నవనీత బైపిసి 45 మొదటి స్థానం, అక్షిత సిఇసి 343 ప్రథమ స్థానం విగ్నేష్ సీఈసీ 339 ద్వితీయ స్థానం, లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

# భూపాలపల్లిలో భానుడి భగభగ

పది రోజులు డేంజర్ బెల్స్

39 - 41 డిగ్రీల టెంపరేచర్ నమోదు

నిర్మానుష్యంగా మారిన రోడ్లు

బయటికి రావాలంటే జింకుతున్న ప్రజలు

అవసరమైతేనే బయటికి వెళ్లాలి

జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్న డాక్టర్లు




**ప్రజాపక్షం/భూపాలపల్లి:** తెలంగాణలో రానున్న 10 రోజుల పాటు వడగాల్పులు కొనసాగుతాయని, నిజామాబాద్, ఖమ్మం, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 C 44 C దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అందులో భాగంగా భూపాలపల్లి జిల్లాలో 12 మండలాల్లో ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ముఖ్యంగా కోల్ బెల్ట్ ప్రాంతమైనందున భూపాలపల్లి పట్టణంలో ఒకపక్క సింగరేణి బొగ్గు మరొక పక్క కే టి పి పి జెన్కో వేడి వల్ల భూపాలపల్లిలో ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఉష్ణోగ్రత 39 C నమోదవుతుండగా, అనుభూతి ఉష్ణోగ్రత 41 C వరకు ఉంది. తేమ శాతం 27 ఉంది. గాలి వేగం తక్కువగా ఉంది. ఈ వారం మొత్తం ఎండ తీవ్రత ఎక్కువగానే ఉంటుంది, ఉష్ణోగ్రతలు 3841 C మధ్య నమోదవుతున్నాయి.ఉష్ణోగ్రత 102 F (39 C) నమోదవుతుంది. అయితే అనుభూతి ఉష్ణోగ్రత 106 F (41 C) వరకు ఉంది. తేమ శాతం 27 ఉంది,గాలి వేగం తక్కువగా ఉంది. 10 గంటల తర్వాత ప్రజలు బయటికి రావాలంటే జంకుతున్నారు. దీంతో పగటిపూట రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. ఇండ్లలో ఉన్న ప్రజలు ఉక్కపోతకు భరించలేక అల్లాడుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ప్రధాన రహదారులని నిర్మానుషంగా మారాయి రాజీవ్, అంబేద్కర్, జయశంకర్ సెంటర్ లన్ని జనాలు లేక బోసిపోయినాయి.ఈ వారం మొత్తం ఎండ తీవ్రత ఎక్కువగానే ఉంటుంది, ఉష్ణోగ్రతలు 101105 F (3841 C) మధ్య ఉంటాయి. రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు 80 F (27 C) వరకు పడిపోతాయి వాతావరణ నిపుణులు చెబుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎండ తీవ్రతతో పాటు వడగళ్ల వానలు కూడా కురిసే అవకాశం ఉంది, కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎండలకు వ్యవసాయ పనులకు వెళ్లేవారు ఉదయంనే వారి పని ముగించుకొని వెంటనే ఇళ్లలోకి చేరుకోవాలని సూచిస్తున్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# 55 శాతం ఉత్తీర్ణత

గతంలో 72 శాతం.. నేడు 55 శాతం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల కేంద్రమైన పాపన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలు తలకిందులు అయ్యాయి. గత ఏడాది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 72 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మెరుగైన ఫలితాలను కైవసం చేసుకున్నారు. కానీ ఈ ఏడాది కేవలం 55 శాతం మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణుల య్యారు. దీనితో ఉత్తీర్ణ శాతం పూర్తిగా పడిపోయింది. గత ఏడాది కళాశాలలో ఔటు సోర్సింగ్ అధ్యాపకులు ఉండేది. ప్రభుత్వం వారిని తొలగించి ప్రభుత్వ అధ్యాపకులను నియమించింది. అందరూ ప్రభుత్వ అధ్యాపకులే ఉన్నప్పటికీ ఫలితాలు రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు మెండుగా ఉన్నాయి. ఈ ఏడాది సెకండ్ ఇయర్ 141 మంది పరీక్ష వ్రాయగా 77 మంది విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారు. ఇందులో మెఘావత్ సుజాత Bipc 888/1000, షాకెర ఎంపిసి 867/1000, కుర్మ వైష్ణవి బిపిసి 843/1000, పి.జ్యోతి సిఈసి 811/1000 టప్పర్స్ గా నిలిచారు. అలాగే ప్రథమ సంవత్సరంలో 202 మంది పరీక్ష వ్రాయగా 113 మంది విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారు. ఎంపిసి పి.రమేశ్ 391/470. బిపిసి షాబొద్దీన్ 345/440, సిఈసి జి. రఘువీర్ 320/500. తో టప్పర్స్ గా నిలిశారు. ఈ విషయంపై ప్రిన్సిపల్ నరసింహులు వివరణ కోరగా సబ్జెక్టు వైస్ గా ఫలితాలు బాగానే వచ్చాయి కానీ పర్సంటేజ్ తగ్గిందన్నారు.


ఎం.సుతాత


షాకెర


పి.జ్యోతి

# మున్సిపల్ సిబ్బందికి ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బందికి ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ శిబిరాన్ని ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా, అందంగా ఉంచేందుకు మున్సిపల్ కార్మికులు నిరంతరం కష్టపడుతున్నారని కొనియాడారు. వారి సేవలు అమూల్యమైనవని, ప్రజల ఆరోగ్యంతో పాటు సిబ్బంది ఆరోగ్యం కూడా సమానంగా ముఖ్యమని స్పష్టం చేశారు. కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు కార్మికులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.నగరంలోని సామాజిక సేవా సంస్థలు, దాతలు తమ స్థాయిలో ముందుకు వచ్చి ప్రజా సేవలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.ఈ సందర్భంగా శిబిరాన్ని నిర్వహిస్తున్న ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి యాజమాన్యాన్ని ఎమ్మెల్యే నాయిని ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవలను ప్రశంసిస్తూ శాలువాతో సత్కరించారు.శిబిరంలో మున్సిపల్ సిబ్బందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి మందులు అందజేయడం, శస్త్రచికిత్స అవసరమైన వారికి తదుపరి చికిత్సకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, నాయకులు కమల్, క్రాంతి,సీఎంహెచ్ఓ రాజిరెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ రాజేష్, ఆర్పీలు, మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థికంగా ఎదగాలి



ప్రజాపక్షం/శివ్వంపేట : మహిళలు కుట్టుమిషన్ నేర్చుకొని ఆర్థికంగా ఎదగాలని గుండ్లపల్లి సర్పంచ్ మమతనర్సింహాయాదవ్ అన్నారు. ఆదివారం గ్రామానికి జలజీవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ నేర్పించుట గురించి జల జీవన్ సంస్థ తరుపున నందినిగౌడ్ ముందుకు వచ్చి కుట్టుమిషన్ ఉపయోగాలు తెలియజేయడం అభి నందనీయమన్నారు. మహిళలు అందరు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మస్కురి సత్యనారాయణ, తలారి సంతోష్, ఎలుక సొమ్మిరెడ్డి, అల్లి అనిత, సాటి అచ్చితసత్తి, సుష్మిత సట్టిరమ్య, పెంజర్ల పూజ, బోయిని సరిత, ఎలుక సుజాత ఉన్నారు.

## రేవంత్‌రెడ్డి కొత్తగా చేసింది ఏమిలేదు..

ప్రజాపక్షం/సిద్దిపేట : రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఏలా ఉందో ప్రజలకు పూర్తిగా అర్థమయిం దని..సిఎం రేవంత్‌రెడ్డి కొత్తగా చేసింది ఏమిలేదని కెసిఆర్ తెచ్చిన పథకాలను ఒక్కోక్కటి బంద్ చేయు స్తున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపిం చారు. ఆదివారం రాత్రి సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజెపి, కాంగ్రెస్ నాయ కులు బిఆర్ఎస్‌లో చేరగా..మాజీ మంత్రి హరీష్ రావు గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బతు కమ్మ చీరలు. కెసిఆర్ కిట్, బిసి బంధు, మైనార్టీ బంధు, గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ, ఇలా ఎన్నో పథకాలను రద్దు చేశారన్నారు. సిఎం రేవంత్ రెడ్డి తీరు గుట్లో రాయి తీయనోడు. ఏట్లో రాయి తీసినట్లు ఉందన్నారు. రాష్ట్రంలో గ్రామ సభలు పెడితే ఆరు గ్యారంటీలు ఏమైనాయని ప్రజలు నిల దీస్తున్నారన్నారు. ఇక్కడ ప్రజలు నిలదీస్తుంటే రేవంత్‌రెడ్డి కేరళ కు పారిపోయారన్నారు. ఆయన పరిస్థితి ఇంట్లో ఈగల మోత, బయట పల్లకిల మోత అన్నట్లుగా ఉందన్నారు. కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణలో ఆరుగ్యారంటీలు అమలై నాయని. కావలంటే తెలంగాణకు వచ్చి చూసుకోవ చ్చని పచ్చి అబద్దాలు చెబుతున్నారన్నారు. మహా లక్ష్మి కింద మహిళలకు 2500 రూపాయలు ఎవరి కైన ఇచ్చారా అని ప్రశ్నించారు.వృద్ధులకు 4వేలు పింఛన్ ఇస్తానని చెప్పి ఆ ఊసే ఎత్తడం లేద న్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రైతులను, ప్రజలను దారుణంగా మోసం చేశార న్నారు. కెసిఆర్ మిషన్ భగీరథతో ఇంటింటికి తాగునీరు ఇస్తే రేవంత్‌రెడ్డి ఆ పథకాన్ని నీరుగా ర్చుతున్నారన్నారు. ఈ ప్రభుత్వం కొత్తగా కట్టిన ఇల్లులేదని అన్ని కూల్చిన ఇండ్లే అని విమర్శిం చారు. అమీన్‌పూర్‌లో ఎటువంటి నోటీసులు ఇవ్వ కుండ శనివారం, ఆదివారంలో పేదల ఇండ్లను కూల్చివేశారన్నారు. హైడ్రా అంటేనే పేదల బతు కులు ఆగం చేయటమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం అంటే బుక్కెడు బువ్వ, తలదాచుకునే నీడ ఇవ్వాలని ఉన్న నీడను లాక్కోని పేదల ఇండ్లు కూల్చుతారా అన్నారు. రేవంత్‌రెడ్డి సిద్దిపేట అభివృ ద్ధిపే కళ్ల మంట అని విమర్శించారు. వెయ్యి పడకల ఆసుపత్రి పనులు 90 శాతం పూర్తయితే కేవలం 10 శాతం పనులే మాత్రమే మిగిలి ఉన్న వాటిని పూర్తి చేసే బాధ్యత లేని దుర్మార్గ ప్రభుత్వమన్నారు. మన సిద్దిపేటనుమనమే కాపాడుకోవాలన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపిలకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈకార్య క్రంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మచ్చ వేణుగో పాల్‌రెడ్డి,కొండం సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

## మోషన్ కాలేజీ విద్యార్థుల ప్రభంజనం




ప్రజాపక్షం/హనుమకొండటౌన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో మోషన్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించి ప్రభంజనం సృష్టించారని మోషన్ కాలేజీ చైర్మన్ వద్ద కొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. బైపిసి మొదటి సంవత్సరంలో పెంట్యార్ లిఖిత 440 మార్క్ లకు గాను 438 మార్క్ లు (నెం.2638118414) సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించినట్లు వద్ద కొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఎంపీసీ రెండవ సం.లో బిట్ల హాసిని 994 మార్క్ లు (నెం. 2638217825), తీర్థల అశ్విత 993 మార్క్ లు (నెం.263821588), పల్లిక శ్రీ వర్ధిత 992 మార్క్ లు (నెం.2638218959), దేవాన్స్ చౌహాన్ 992 మార్క్ లు (నెం. 2638219732), ఇమ్మడి శరణ్య 991 మార్క్ లు (నెం. 263822055) సాధించారు. ఎంపీసీ మొదటి సం.లో కంచ అశ్వర్య 466 మార్క్ లు (నెం. 2638118058), బొమ్మిడి రక్షిత 465 మార్క్ లు (నెం.2638117932), దొంత సంజన 465 మార్కులు (నెం. 2638118732) వీరితో పాటు అనేక మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు,ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, ప్రిన్సిపాల్ మారెపెల్లి సమ్మయ్య, కోటా అధ్యాపకులు అనూప్ కపూర్, పాఠక్, సీనియర్ అధ్యాపకులు సరో త్తంరెడ్డి, బిక్షపతి గౌడ్ , శ్రీనివాస్ ఆఫీస్ స్టాఫ్ మండల రాజు, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, శనిగరపు సుమన్, మౌనిక, కడారి అనిల్ యాదవ్ తదితరులు పాల్గొ న్నారు.

## ఇంటర్ ఫలితాలలో శివాని విశ్వరూపం




ప్రజాపక్షం/హసన్ పర్తి : ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ జూని యర్, సీనియర్ పరీక్షా ఫలితాలలో శివాని జూని యర్ కళాశాల విద్యా ర్థులు మరోసారి విశ్వ రూపం ప్రదర్శించారు. ఎంపీసీ సెకండ్ ఇయర్ విభాగంలో నేరెళ్ళ రిషిత 995/1000, లాకుంట్ల చక్రిక 994/1000, ఆల కుంట్ల నవ్య 994/1000, బక్క సంధ్య 994/1000, కనకం రంజిత్ 994/1000, బైపీసీ సెకండ్ ఇయర్ విభాగంలో పొనుగంటి సహస్ర శ్రీ 995/1000 సాధిం చగా ఎంపీసీ మొదటి సంవత్సరం విభాగంలో మేకల శ్రావ్య 468/470, వీనవేణి అఖిలేష్ యాదవ్ 467/470, పాక రక్షిత 466/470, కేసరి రితిక 466/470, బైపీసీ మొదటి సంవత్సరం విభాగంలో తాళ్లపల్లి వర్షిత 437/440, బుద్దె వైష్ణవి 436/440, మాలోతు గాయత్రి 436/440, సీఈసీ మొదటి సంవ త్సరం విభాగంలో గుండెబోయిన అజయ్ 485/500 మార్కులు సాధించారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలను సాధిస్తూ ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ 2026 ఫలితాలలో కూడా చరిత్రను తిరగ రాస్తూ ఎంపీసీ, బైపీసీ విభాగాలలో మంచి మార్కులు సాధం చిన శివాని విద్యార్థులను కరస్పాండెంట్ టి. స్వామి, ప్రిన్సిపాల్ లు జి. సురేందర్ రెడ్డి, వి. చంద్రమోహన్, డైరెక్టర్ లు టి. రాజు, ఎన్. రమేష్, ఏ. మురళీధర్, వి. సురేష్, ఎస్. సంతోష్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో వైబ్రంట్ జూనియర్ కాలేజి ప్రభంజనం




ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : ఇంటర్మీడియట్ ఫలి తాలలో వైబ్రంట్ జూనియర్ కాలేజి విద్యార్థులు ప్రభం జనం సృష్టించారని వైబ్రంట్ జూనియర్ కాలేజీ చైర్మన్ సిరంగి శ్రీనివాస్, డైరెక్టర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి సంయుక్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జూని యర్ కాలేజి డైరెక్టర్ సిహెచ్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆదివారం తెలంగాణ రాష్ట్రం విడుదల చేసిన మార్చి 2026 ఇంటర్మీడియట్ ఫలితాలలో వైబ్రంట్ జూని యర్ కాలేజి విద్యార్థులు అత్యధికంగా ప్రథమ ఫలి తాలు సాధించారని, ఇలాంటి ఫలితాలు మొదటి బ్యాచ్లోనే సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. వైబ్రంట్ అకాడమి మొదటి నుండి జేఈఇ మేయిన్స్, అడ్వాన్స్, నీట్, ఇంటర్మీడియట్ లలో అత్యు త్తమమైన శిక్షణను వరంగల్లో అందించడం జరుగుతుం దని వారు తెలియజేశారు. తదనంతరం ఎమ్.పి.సి. మొదటి సంవత్సరం లో అల్లపురం రిషీకీర్తన్ 468/470, మాలోతు వెన్నెల 468/470, కంచర్ల పౌర్ణమి 468/470, బై.పి.సి. లో గుగులోతు అరుందతి 437/440, బానోతు అక్షయ 437/440, పెరుక యోగిత 436/440,వీరితో పాటుగా మొదటి సంవ త్సరం ఎమ్.పి.సి.లో 48 మంది విద్యార్థులు 460/470 మార్కులకు పైగా, బై.పి.సి.లో 17 మంది విద్యార్థులు 430/440 మార్కులకు పైగా సాధిం చారు.రెండవ సంవత్సరం ఎమ్.పి.సి. లో కందికొండ రంజిత్కుమార్ 993/1000పోషాల శ్రీమహర్ష 992/1000 ముసుకు సోనుప్రియ 991/1000 గోనే జాహ్నవి 991/1000, బై.పి.సి.లో అజ్మీర హర్షిత 982/1000 కునుసోతు 981/1000 వీరితో పాటుగా రెండవ సంవత్సరంలో 14 మంది విద్యార్థులు 985/1000 పైగా సాధించిన విద్యార్థులను అభినం దించారు. ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకో వడం వలనే ఈ ఫలితాలు సాధించారని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో వైబ్రంట్ అకాడమి ప్రిన్సి పాల్ టి. శేషుకుమార్, అడ్మినిస్ట్రేషన్ హెడ్ జి. రఘు పతి,కోఆర్డినేటర్ రామ్ గుమ్మడి, అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూతగాదాలో తమ్ముడిపై అన్న దాడి



ప్రజాపక్షం/వేలేరు: వేలేరు మండలకేంద్రంలో శనివారం సాయంత్రం రోడ్డుపై నడుచుకుంటూ వెలుతున్న కారం రాజిరెడ్డిపై తన అన్న కారం సుధాకర్‌రెడ్డి కర్రతో దాడిచేయగా తలకు, కాళ్లకు, వీపుపై బలమైన గాయాలు కాగా గమనించిన స్థానికులు తన బంధు వులకు సమాచారం అందించగా చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తర లించి చికిత్స అనంతరం తిరిగి ఇంటికి చేరుకున్న రాజిరెడ్డి ఇంటికి ఆదివారం ఎసై ఎ సురేష్ వెళ్లి దాడికి గల వివరాలను అడిగి తెలుసు కొని తెలంగాణ పోలీసులు ఆన్సైట్ ఎఫ్ఐఆర్ విధానంలో బాధితులు స్టేషన్‌కు రానిరాలేని పరిస్థితిలో ఉన్నప్పుడు బాధితుడు ఉన్న ప్రదేశా నికి వెళ్లి మొబైల్ టెక్నాలజీతో ఎఫ్ఐఆర్ నమోదు చేసే కొత్తపద్ధతి ద్వారా కేసును పరిశీలన చేసి నమోదు చేయడం జరిగింది.ఈసంధ ర్భంగా ఎసై మాట్లాడుతూ తెలంగాణ పోలీసులు ఆన్సైట్ ఎఫ్ఐఆర్ విధానం ఇదివేగవంతమైన న్యాయం కోసం బాధితులు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సిన అవసరం లేకుండా నేరం జరిగిన వెంటనే ఘటనా స్థలంలోనే ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేయడం జరుగుతోం దని తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో స్నేహ విద్యార్థుల ప్రభంజనం





ప్రజాపక్షం/రామాయం–పేట: ఐసిఈ 2026 ఫలి తాల్లో రామాయంపేట స్నేహ విద్యార్థులు ప్రభం జనం సృష్టించారు. రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించి శభాష్ అనిపించు కున్నారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో బుత్విశ్రీ 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంకు సాదించారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో లోకేష్ 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాదించారు. బైపీసీ విభాగం మొదటి సంవత్సరంలో స్పందన 440 మార్కులకు గాను 434 మార్కులు సాదించి రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు సాదించారు. సీఈసీ విభాగం మొదటి సంవత్సరంలో జోయా తబస్సుం 500 మార్కులకు గాను 452 మార్కులు సాదించి జిల్లా 2వ ర్యాంకు సాదించారు. ఎంఈసీ విభాగం మొదటి సంవత్సరంలో సిద్ధి మితల్ 500 మార్కు లకు గాను 457 మార్కులు సాదించి డివిజన్ 1వ ర్యాంకు సాదిం చారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో అయెషా తబస్సుం 1000 మార్కులకు గాను 978 మార్కులు సాదించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో శ్రీకరి 1000 మార్కులకు గాను 984 మార్కులు సాదించారు. శివనందన 980 మార్కులు, సీఈసీలో ద్వితీయ సంవ త్సలంలో మోహిన్ 1000 మార్కులకు గాను 928 మార్కులు సాదిం చారు. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 16 మంది విద్యార్థులు 4వంద లకు పైగా మార్కులు సాదించారు. సీనియర్ ఇంటర్ ఫలితాల్లో 10 మందికి పైగా విద్యార్థులు 9వందలకు పైగా మార్కులు సాదించారు. ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థిని, విద్యార్థులను ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్‌రావు, మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు, కళాశాల కరస్పాండెంట్ వలిశెట్టి సత్యనారాయణలు అభినందిం చారు.

## యువకుడు మిస్సింగ్



ప్రజాపక్షం/శివ్వంపేట: శివ్వంపేట మండలం భీమ్లతండాకు చెందిన మాలోత్ జగన్ (27) అనే యువకుడు మిస్సింగ్ అయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాలోత్ జగన్ వ్యవసాయ పనులు చేసుకుంటుండేవాడు. అయితే ఈ నెల 11న రాత్రి 7గంటల ప్రాంతంలో తన బైక్ తీసుకొని ఇంటిని వెళ్లి ఉదయం వరకు కూడా ఇంటికి రాలేదు. దీంతో కుటుంబీ కులు ఫోన్ చేస్తే స్విచాఫ్ రావడంతో చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికారు. ఎటువంటి ఆచూకి లేకపోవడంతో జగన్ తల్లి మాలోత్ జమ్ము ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపారు.

## ప్రమాదం జరిగితే బాధ్యులెవరు...?

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండల కేంద్రంలోని మెద్దులగూడెం 163 జాతీయ రహదారి నుండి పసర చౌరస్తాలో ఇటీవల కూల్చివేసిన గృహం కి సంబందించిన పై కప్పు రేకులు మట్టి కుప్పలు రోడ్డు పై చిందర వందరగా పడిపోయి వుండతంతో ప్రయాణికులకు ద్విచక్రవాహన దారులకు ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరు అని దీనికి సంబందించిన అధికారులు తక్ష ణమే స్పందించి వీటిని తొలిగించగలరని ప్రయాణికులు కోరుతున్నారు.

## పటాన్‌చెరు మార్కెట్ కమిటి సన్మాన సభ



**ప్రజాపక్షం/పటాన్‌చెరు:**పటాన్‌చెరు నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పటాన్ చెరు మార్కెట్ కమిటి నూతన పాలక మండలి సన్మాన సభకు మంత్రులు దామోదర్‌రాజనర్సింహా ,వివేక్ వెంకటస్వా మితో కలిసి నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు నూతన వ్యవ సాయ కమిటీ చైర్మన్ శివానందం ,వైస్ చైర్మేన్ రాజశేఖర్ ,కమిటీ సభ్యులను అభి నందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ కష్ట పడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని మరోసారి బుజువైంద న్నారు. తన సొంత ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే ,మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని మోసం చేసి తిరిగి వెళ్లాడని విమర్శించారు. నియోజక వర్గ సీఎస్ఆర్ నిధులపై ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే గత పన్నెడు సంవత్సరా లలో జరిగిన నిధుల గోల్ మాల్‌పై సమా దానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ,ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ప్రీతం ,,కార్పోరేటర్ పుష్ప నాగేష్ యాదవ్ ,జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షులు కాట సుదా మండల బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు కాంగ్రెస్ నాయ కులు శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త కూర పండరిని పరామార్శించిన మంత్రి శ్రీదర్‌బాబు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ప్రముఖ వ్యాపార వేత్త, భద్రచలం ఆలయం మాజీ ధర్మకర్త కూర పండరిని ఆదివారం రాత్రి శ్రీదర్ బాబు పరామర్శించారు. గత కొన్ని నెల లుగా ఆనారోగ్యంతో ఉంటు ఇంట్లో చికిత్స పొందుతున్నారు. మంత్రి శ్రీదర్ బాబు కూర పండరిని పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులతో ముచ్చటించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కూరపండరికి మరింత మెరుగైన వైద్య చికి త్సలు అందించేందుకు తనవంతు సహ కారం అందిస్తామన్నారు. ఆనంతరం మంత్రి శ్రీదర్‌బాబును కాంగ్రెస్ నేతలు మాజీ పట్టణ అధ్యక్షుడు గుండెటి శ్రీనివాస్, మార్క సతీష్‌తో పాటు పలువురు నేతలు సన్మానించారు.

# మహనీయుల ఆలోచన సమాజానికి మార్గదర్శకం

### విద్యార్థులు మహనీయులను చదువుతూ నిత్య విద్యార్థులుగా మారాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**మహనీయుల ఆలోచన సమా జానికి మార్గదర్శకమని భూపాలపల్లి ఎస్సై సాంబమూర్తి అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని స్థానిక ఇంటిగ్రే టెడ్ హాస్టల్లో మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ లా జయంతుల ముందస్తు వేడుకలను ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగింది. ఈ సమాజంలో విజ్ఞానానికి కేంద్రా లుగా మిగిలినటువంటి విద్యా కేంద్రాల్లో మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే వారి సతీమణి సావిత్రిబాయి పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషిని స్మరిస్తూ విద్యార్థులు గొప్ప ఆశయ సాధనను పెంచుకొని ఈ దేశ పురోగతిలో ఈ దేశం శాస్త్రీయంగా సైతాంతికంగా సామా జిక ఆర్థిక రంగాల్లో రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా నవ సమాజ నిర్మాణంలో విద్యార్థులందరూ భాగ స్వామ్యం అయ్యే విధంగా విద్యను అభ్యసించాలని అన్నారు. మహనీయుల ఆశ వారసత్వాన్ని పునికి పుచ్చు కొని ఈ సమాజంలో మానవ నైతిక విలువలను కాపాడే విధంగా శాస్త్ర సాంకేతిక విద్య విజ్ఞాన రంగాలలో విద్యా ర్థులు రాణించాలని ఉన్నత శిఖరాలను అధిరోహించేం దుకు నిత్యం మహనీయులను చదవాలని మానీలను అధ్య యనం చేస్తేనే ఆశయ సాధనలో వచ్చే ఆటుపోట్లను ఎదు ర్కోగలుగుతామని ప్రతి విద్యార్థిని ఒక సావిత్రిబాయి పూలే లా శ్రమించాలని విద్యార్థులకు వారి సందర్భంగా సూచిం చారు. ఈ కార్యక్రమంలో 60 మంది విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కర్మకు హాజరై ఆర్థికసాయం



**ప్రజాపక్షం/తాడ్వాయి:**రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మండలాధ్య క్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ సూచనల మేరకు తాడ్వాయి మండలం లింగాల గ్రామానికి చెందిన కోరం బాబురావు కుమారుడు అయిన కోరం జస్వంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి దశ దిన కర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, అర్థిక సహా యంగా 50 కెజిల బియ్యం, రూ.2వేల లింగాల సర్పంచ్ మొగుళ్ళపల్లి రవీందర్ అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్ర మంలో తాడ్వాయి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్రకొల్ల తిరుపతి, మండల ఎస్‌టి సెల్ అధ్యక్షులు మంకిడి ప్రశాంత్, మాజీ ఎంపిటిసి పోతరాజు వార్డు సభ్యులు మంకిడి జగన్ ఊకె క్రిష్ట, పాపారావు ఊకె రవీందర్, కోరం సారయ్య ఊకె కాంతారావు, చెన్నూరు సతీష్, వెంకన్న, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబును పరామర్శించిన భూక్య జంపన్న



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**ములుగు జిల్లా గోవిందరా వుపేట మండల మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు అనా రోగ్యానికి గురై హైదరాబాద్ లోని ప్రముఖ ఆసుపత్రి లో హార్ట్ స్టెంట్ చికిత్స పొందిన విషయం తెలిసిందే ప్రస్తుతం హైదరాబాద్‌లోని తమ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటు న్నారు ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నియోజక వర్గ నాయకులు భూక్య జంపన్న హైదరా బాదులోని హరిబాబు గారి నివాసానికి వెళ్లి ఆయనను పరా మర్శించారు ఈ సందర్భంగా హరిబాబు గారి ఆరోగ్య పరి స్థితి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గోవిందరావుపేట మండల అధ్యక్షులు లకావత్ నరసింహా నాయక్ గోవిందరావుపేట మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పూర్ణచందర్ చల్వాయి ఉపసర్పంచ్ భూరెడ్డి మధు బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యువ నాయకులు బాధావత్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టి జెన్, అన్‌మ్యాన్డ్, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కరిం చాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్ చేశారు. తొర్రూరు విద్యుత్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ జేఏసీ యూనియన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మెకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మద్దతు తెలిపి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జీవో నెంబర్ 11ను అమలు చేసి విద్యుత్ కార్మికులను ఆర్టిజెన్లుగా గుర్తించి రెగ్యులర్ వేతనాలు అందించి, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చార న్నారు. రాష్ట్రంలో 24గంటల విద్యుత్ సరఫరా అందించ డంలో విద్యుత్ కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యుత్ కార్మికుల సమస్యలను కేటీ రామారావు, హరీశ్‌రా వుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కార్మికులను విద్యా అర్హత ఆధారంగా ఆర్టీజెన్ ఉద్యోగులుగా కన్వర్షన్ చేయడం, ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయడం, టీజీఎస్పీడీసీఎల్, టీజీఎస్‌పీడీసీ ఎల్ సంస్థలో పని చేస్తున్న అన్‌మ్యాన్డ్ కార్మికులను ఆర్టీజె న్లుగా విలీనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ చైర్మన్ ధరావత్ సికిందర్, మహబూబాబాద్ జిల్లా కో కన్వీనర్ మచ్చ సతీశ్, డివిజన్ చైర్మన్ పసుపులేటి మధు, బంధారపు శ్రీను, నాగరాజు, ఖాజాబీ, సునీల్ కుమార్, జ్యోతి, స్వప్న, చంద్రప్రకాశ్, సుభాష్, ఉపేందర్, రామకృష్ణ, సందీప్, శ్రీరామ్, నారాయణ, రవి, నవీన్, భూపాల్, ఎల్లాగౌడ్, అన్ మ్యాన్డ్ కార్మికులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువాన్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/తాడ్వాయి:**హన్మకొండలోని గార్డియన్ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమ్మక్క తల్లి పూజారి సిద్దబో యిన రానా రమేష్ స్వప్న దంపతుల కుమారుడు యువాన్ పుట్టిన రోజు సందర్భంగా మంత్రి సీతక్క కేక్ కట్ చేసి శుభాకాం క్షలు తెలిపి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి అండగా ఉంటానని అధైర్య పడొద్దని ఏ అవసరం ఉన్న స్వయంగా తెలిపాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న వికాస్ హైస్కూల్ విద్యార్థులు




**ప్రజాపక్షం/తొర్రూరు :** ఇన్‌స్పైర్ ఐఐటీ నీట్ ఫౌండేషన్ ఎక్స్ లెన్స్ 2026 ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఐఐటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి టాపర్‌లుగా ఎంపికైన తొర్రూరు పట్టణ కేంద్రంలోని వికాస్ హైస్కూల్ విద్యార్థులు అవార్డులు అందుకున్నారు. హను మకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ చేతుల మీదుగా తొర్రూరులోని వికాస్ హైస్కూల్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, షీల్డ్‌లను పాఠశాలల నిర్వాహకుల సమక్షంలో ఇన్‌స్పైర్ ఐఐటీ నీట్ ఫౌండేషన్ నిర్వాహకులు అందజేశారు.

## మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌కు మాజీ మంత్రి దయాకర్‌రావు పరామర్శ



**ప్రజాపక్షం/తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తొర్రూరు మండల మాజీ జెడ్పీటీసీ, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటికి చేరుకోగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించి యోగక్షేమాలను, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆదివారం తొర్రూరులోని మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ ఇంటికి మాజీ మంత్రి దయాకర్‌రావు వెళ్లి ఆరోగ్య యోగక్షేమాలను తెలుసుకొని త్వరగా కోలుకొని అన్నారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయ కులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో జఫర్‌గడ్ విద్యార్థినుల ప్రతిభ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రానికి చెందిన విద్యార్థినులు ఇంటర్ ఫలితాలలో ప్రతిభ చాటారు. ఆదివారం విడుదలైన ఫలితాలలో ఎంపీసీ విభాగంలో వర్ష, వైష్ణవి అత్యధిక మార్కులు సాధించారు. గందె సోమన్న, సమత దంపతుల కుమార్తెలైన వీరు హన్మకొండలోని ప్రైవేట్ కళాశాలలో చదువుతున్నారు. వర్ష ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1000కి 994 మార్కులు సాధించింది. వైష్ణవి ప్రథమ సంవత్సరంలో 470కి 465 మార్కులు సాధించి మెరిసింది. గ్రామానికి మంచిపేరు తీసుకువచ్చిన ఈ విద్యార్థినులను గ్రామస్థులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు వారి విజయంపై అభినందించడంతోపాటు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## కస్తూరాబ 100శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండలంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2025 26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. కొత్తగా ప్రారంభించిన ఫార్మా టెక్నాలజీ కోర్సులో మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా 100శాతం ఫలితాలు సాధించారు. కథా అలేఖ్య 500 మార్కులకు గాను 459 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. మండల టాపర్‌గా చదువులో రాణించడంతో వారి నాన్న టోని ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. పలువురు గ్రామస్థులు అలేఖ్యను అభినందించడం జరిగింది.

## ఇన్‌స్పైర్ ఐఐటీ నీట్ ఫౌండేషన్ స్టేట్ లెవెల్ ఎక్సలెన్స్ అందుకున్న విద్యార్థులు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఇన్‌స్పైర్ ఐఐటీ నీట్ ఫౌండేషన్ ఎక్సలెన్స్ 2026 ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఐఐటీ పరీక్షలో మండలంలోని మహర్షి విద్యా మందిర్, సిద్దార్థ విద్యాలయం పాఠశాలలకు చెందిన విద్యార్థులు యామిని, మానస ఉత్తీర్ణులై స్టేట్ టాపర్లుగా ఎంపికైనట్లు ఆయా పాఠశాలల యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో మహర్షి విద్యామందిర్ కరెస్పాండెంట్ నరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ వెంకటాచారి, సిద్దార్థ విద్యాలయం ప్రిన్సిపల్ రవీందర్, శాంతన్, ఉపాధ్యాయులు దామోదర్, పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:**ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిడిగొండ వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని సీజ్ చేసి డ్రైవర్ తూడి శ్రీకాంత్‌తో పాటు ట్రాక్టర్ యజమాని అబ్బాస్ మియాపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ యాదవ్ మాట్లాడుతూ ఎవరైనా ఇందిరమ్మ ఇళ్లకు గానీ, స్థానిక అవసరాలకు గానీ ఇసుక అవసరమైతే మండల తహశీల్దార్ కానీ జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకున్న తర్వాతనే ఇసుక రవాణా చేయాలని ఆయన పేర్కొన్నారు. లేదంటే ట్రాక్టర్ యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# నేడు కాళేశ్వరం దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

### 12 మంది సభ్యులతో ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం నేడు (సోమవారం)ఉదయం పది గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ మహేష్ ప్రకటించారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కాళేశ్వరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు విషయంలో గత ఏడాదిన్నర కాలంగా అనేక మార్లు వాయిదా పడిన ఆలయ నూతన పాలకమండలి నియామకానికి ఎట్టకేలకు మంత్రి శ్రీధర్ బాబు పచ్చ జెండా ఊపి పాలకమండలి సభ్యుల పేర్లను ఖరారు చేయగా రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుండి ఇటీవల పాలకమండలికి సంబంధించిన అధికారిక నియామకం ఉత్తర్వులు జారీ చేసారు. ఎక్స్‌అఫీషియో సభ్యునిగా ఆలయ అర్చకుడితో సహా 12 మంది సభ్యులు గల ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం సభ్యులలో ఒకరైన మంథని ప్రాంతానికి చెందిన అవధానుల మోహన్ శర్మ ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ పదవి వరించనుంది. చైర్మెన్ రేసులో మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులున్న మోహన్ శర్మకు మిగితా సభ్యులు ఆమోదం తెలిపి చైర్మెన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నారు.రెండేళ్ళ పాటు కొనసాగనున్న ఆలయ నూతన పాలకమండలికి వచ్చే మే నెలలో జరుగనున్న సరస్వతి అంత్య పుష్కరాలు,వచ్చే ఏడాదిలో జరిగే గోదావరి పుష్కరాలు కీలకంగా మారనునుండగా,అధిపత్య ధోరణిలో ఎవరికి వారె యమునా తీరే అనే రీతిలో గాడి తప్పిన దేవస్థానం సిబ్బంది విషయంలో నూతన పాలకమండలి ఎంత వరకు సఫలీకృతం అవుతుందోనంటూ భక్తులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్లపై ధాన్యం ఎండబెట్టేటపుడు జాగ్రత్తలు పాటించాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** తమ్మడపల్లి గ్రామంలో రోడ్లపై ధాన్యం ఎండబెట్టడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో చర్యలు చేపట్టిందని గ్రామ అభివృద్ధి కమిటి చైర్మని అన్నం బ్రహ్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రివేళలల్లో వాహనదారులు, యువతకు ఇబ్బందులు కలగకుండా రెడ్ సిగ్నల్ పాయింట్లు అందుబాటులోకి తెచ్చిందన్నారు. ధాన్యం ఎండబెట్టే రైతులు ముందుగా పంచాయితి సిబ్బందిని సంప్రదించి ఈ పాయింట్లు తీసుకోవాలని సూచించారు. ఎండబెట్టే ప్రదేశంలో రెండువైపులా తప్పనిసరిగా ఈ సిగ్నల్ పాయింట్లు ఉంచాలని సూచించారు. మొదటి 5 రోజులు ఉచితంగా, అనంతరం రోజుకు రూ.100 చొప్పున చార్జ్ విధించడం జరుగుతుందన్నారు. పాయింట్లు తీసుకునే సమయంలో రూ.1వేయి డిపాజిట్ చెల్లించి, తిరిగి ఇచ్చిన తర్వాత రీఫండ్ పొందవచ్చన్నారు. నిబంధనలు పాటించకుండా ప్రమాదాలు జరిగితే బాధ్యత సంబంధిత వారిదేనని హెచ్చరించారు.

# పేదల పెన్నిధి మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/మంగపేట :**పేదల పెన్నిధి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు మంత్రి సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాలతో ఆదివారం మంగపేట మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమాన్ని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేద ప్రజానీకానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. మంత్రి సీతక్క సహకారంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండో విడత ఇందిరమ్మ గృహాల మంజూరు కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. అకినేపల్లి మల్లారం వంటి వెనుకబడిన గ్రామాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు ఆయన వెల్లడించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఎక్కడ ఒక్క ఇంటిని నిర్మించకపోవడం విచారకరమన్నారు. తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు చెట్టుపల్లి సప్తారాణి రవి, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి, సాంబశివ రెడ్డి, మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అయ్యోరీ యానయ్య, ధూళిపాల బాలకృష్ణ, కటుకూరు శేషయ్య, లక్కీ వెంకన్న, గంగినేని శేషగిరి, తూడి భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ ఫ్లక్స్ ప్రింటింగ్ ను ప్రారంభం



**ప్రజాపక్షం/గణపురం:**ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలం కేంద్రంలో మోరే రాజుకి చెందిన రాయల్ ఫ్లక్స్ ప్రింటింగ్ ను ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్తన్న మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని, ఇటువంటి వ్యాపార సంస్థలు స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని యువ పారిశ్రామికవేత్తలు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. చిన్న స్థాయి పరిశ్రమలు గ్రామాల అభివృద్ధికి కీలకమని, ఇలాంటి ప్రయత్నాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, గ్రామస్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో రాణించాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించాలని ఉత్సవాల కమిటీ అధ్యక్షులు గద్దల కిషోర్ కుమార్, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జనగామలోని ప్రెస్టన్ గ్రౌండ్‌లో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో రాయల్స్, ఈగల్స్ జట్లు తలపడగా వారు టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు జెరిపోతుల కుమార్, మాజీ అధ్యక్షులు వెంకటస్వామి, శేఖర్, పరుశరాములు, రాజు, ఉపేందర్, సురేష్, మౌనిక, కుమార్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో, నేరాలను నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పాలకుర్తి సీఐ జానకీరామ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు ఈ నెల 13 నుంచి 18 వరకు జరిగే కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ 2026 కార్యక్రమం ద్వారా వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించడంతోపాటు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ఐదవ రోజుకు చేరిన సమ్మె,రాబోయే రోజుల్లో మరింత ఉధృతంగా సమ్మె



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ప్రభుత్వం యాజమాన్యం తక్షణమే స్పందించి ఆర్టిజన్ అన్ మ్యాన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు తెలిపారు.భూపాలపల్లి డివిజన్ ఆఫీస్ పరిధిలో నిర్వహిస్తున్న ఆర్టిజన్,అన్మాండ్ కార్మికులు చేస్తున్న సమ్మె ఐదవ రోజుకు చేరింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాజమాన్యం ప్రభుత్వం కార్మికుల సమస్యలపై స్పందించకపోవడం పట్ల జేఏసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరవేదిక సమ్మె కార్యక్రమం రాబోయే రోజుల్లో యథావిధిగా కొనసాగుతుందని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ నాగుల తిరుపతి రెడ్డి, ,తిప్పారపు రాజు,వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ యాళ్ల సురేందర్ రెడ్డి,నాయకులు కొర్రి సుధాకర్,సమ్మయ్య కార్మికులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో అత్యధిక మంది ఆరాధించే వ్యక్తి అంబేద్కర్ ఒక్కరే

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ప్రపంచంలోనే అత్యధిక మంది ఆరాధించే వ్యక్తి డా. బీఆర్ అంబేద్కర్ అని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండలంలోని బాంజిపేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతత్న అవార్డు గ్రహీత డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడియం శ్రీహరి పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని విష్కరించడం జరిగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కడియం మాట్లాడుతూ అంబేద్కర్ జయంతికి రెండు రోజుల ముందే గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, స్థానిక సర్పంచ్ గైని శ్రీనివాస్, ఎంఆర్‌పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ మల్లేష్, నాయకులు సుధాకర్, యాదగిరి, ఎల్లయ్య, కుమార్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంఎల్‌ఎ

**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండలం సూరిపెల్లి గ్రామంలో నిర్వహించిన వివాహా వేడుకల్లో మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులు శివకోటి వర్షితలను ఆశీర్వదించారు. మేకల చంద్రకళ చెన్నమల్లు దంపతుల కుమారుడు శివకోటి వివాహం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ సభ్యుడు గటిక అజయ్ కుమార్, మాజీ ఎంపిపి జాటోత్ రమేష్ నాయక్, సీనియర్ నాయకుడు కొమ్ము రమేష్ యాదవ్, మండల నాయకులు కట్కూరి నరేందర్ రెడ్డి, బొల్లెబోయిన వీరస్వామి, దేవనబోయిన వీరభద్రం, సర్పంచ్ గీత భాస్కర్, ఉప సర్పంచ్ గడుదుల రాజశేఖర్, పార్టీ అధ్యక్షుడు చార్ల సుధీర్‌రెడ్డి, నాయకులు బోళ్ల రాజు, దొమ్మటి పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన జాబిల్లి

**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కవి ఉపాధ్యాయులు కుటుంబానికి చెందిన మరో అణిముత్యం ఇంటర్ ఫలితాల్లో తన పెద్దలను కనబరిచారు. ఆ ఇంట్లో మరో విద్యా జ్యోతి వెలిగింది. ఫస్ట్ ఇయర్‌లో 440 మార్కులు గాను 427 మార్కులు సాధించిన జాబిల్లి విజయంతో కుటుంబంలో ఆనంద కేళి నెలకొంది. ఆమె కృషి, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసివచ్చి ఈ అద్భుత ఫలితాన్ని అందించింది. జాబిల్లి సాధించిన ఈ విజయం ఆ కుటుంబానికే కాకుండా గ్రామానికి కూడా గర్వకారణంగా నిలిచింది. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందరూ ఆశీర్వదిస్తున్నారు

## ఇన్‌స్పైర్ ఐఐటి ఎక్సలెన్స్ అవార్డులలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తిః** ఇన్‌స్పైర్ ఐఐటి ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026 కార్యక్రమంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుండి మెరుగైన ప్రతిభ కనబరిచే విద్యార్థులను గుర్తించి సన్మానించడం ద్వారా వారికి మరింత ఉత్సాహం కలుగుతుందని తెలిపారు. భవిష్యతులో దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలంటే ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని వారు అన్నారు. విద్యా ప్రతిభను, పాఠశాల టాపర్లను గౌరవించేందుకు ఇన్‌స్పైర్ ఐఐటి, నీట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల లక్ష్య సాధనకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందించే సహకారం కూడా ఎంతో ముఖ్యమని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికేట్లు, స్మారక చిహ్నాలు అందజేసి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మచ్చ లక్ష్మినారాయణ, చిర్ర మల్లయ్య, సుధామ్ చరణ్, పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య పరీక్షలు



**ప్రజాపక్షం/ నర్సంపేట:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా వాకర్స్ ఇంటర్‌నేషనల్ 303 గవర్నర్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నర్సంపేట పట్టణంలోని మిని స్టేడియంలో ఉచిత బిపి, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య పరీక్షలు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తామని, వాకర్స్, స్త్రీ ,పురుషులు ప్రతి రోజు వాకింగ్ చేస్తూ ఆరోగ్యవంతంగా ఉండాలని, ఈ వైద్య పరీక్షలు చేసినటువంటి వైద్య సిబ్బంది గొడిశాల భాస్కర్ గౌడ్, వీరబోయిన శ్రావణ్ కుమార్, మేడ రాము, పాలడుగుల రవిలకు వాకర్స్ ఇంటర్నేషనల్ 303, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారికి టీ షర్ట్స్ అందించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, కోశాధికారి సంకినేని కృష్ణ, ఉపాధ్యక్షులు పుల్లూరి స్వామి గౌడ్, రాపాక చంద్రమౌళి, వెంగళ బిక్షపతి, కల్తి సారంగపాణి, పెనక రామస్వామి, సహాయ కార్యదర్శిలు హైమద్ పాషా, ఈసాల లక్ష్మయ్య, వీరస్వామి, శ్యాం ప్రసాద్, రాజేంద్ర బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేశపాక అశోక్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు బానోత్ వెంకన్న, అశోక్, వరప్రసాద్, స్టేడి యం ఇన్చార్జి కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్, 250 మంది స్త్రీ, పురుషులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ సంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కోశాధికారిగా ఎన్నిక

### ఇట్టబోయిన రవి, రాష్ట్ర నాయకులుగా గుర్రం అజయ్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన అరుణోదయ సాంస్కృతిక సమైక్య 7వ మహాసభలో అరుణోదయ రాష్ట్ర కోశాధికారి ఇట్టబోయిన రవి, అరుణోదయ రాష్ట్ర నాయకులు గుర్రం అజయ్‌లు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దోపిడి రాజ్యంపై ఎక్కుపెట్టిన గలమై, శ్రామిక వర్గాల వెన్నుతట్టే బలమై ఉదయించిన స్వర ప్రభాతమే అరుణోదయ సంస్కృతిక సమైక్య అన్నారు. తెలంగాణ రైతంగా సాయుధ పోరాటంలో గర్జించిన బండి యాదగిరి వారసత్వాన్ని ఒడిసి పట్టుకున్నది అని, శ్రీకాకుళం జమిడికా మోత పాణిగ్రహి పాటల స్ఫూర్తితో, గోదావరిలోయ ప్రతిఘటన ప్రేరణతో అరుణోదయ 1974 లొ ఆవిర్భావించిందని, 52 సంవత్సరాల ఈ సుధీర్గ ప్రయాణం లో దోపిడి, పిడన, అణిచివెతలకు వ్యతిరేకంగా డప్పుల దరువుల మొగుస్తూ ఉప్పెన తీరుగా ఉరికోస్తున్న జానపదాలతో జైత్రయాత్ర సాగిస్తుంది. పల్లె ప్రజల జీవితం నుండి జాలువారిన ఒగ్గు కథ, బుర్ర కథ, హరికథ, నృత్యం లాంటి అనేక కళారూపాలతో ప్రజలని చైతన్యం చేసింది. తెలంగాణ లొ జరిగిన సారా, కరువు, డ్రగ్స్, గంజాయి, వరకట్నం వేధింపులు, మూఢనమ్మకాలపై పాటల తో ఉద్యమం చేసి ప్రజలని చైతన్యంచేసిందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాటతో ఆంధ్ర పాలకుల దోపిడీని, మోసాన్ని కళా రూపాల తో తూట లాంటి పాట తో ప్రజలను ఉద్యమం వైపు నడిపించిందన్నారు, తెలంగాణ దూం దాంతో ఆంధ్ర పాలకులని దుమ్ము లేపిందని, గిరిజన, దళిత ముస్లిం మైనారిటీ, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం జరిగిన ఉద్యమంలో పాలకులను పాటల గళంతో ప్రశ్నించిందన్నారు. ఈ క్రమంలో అనేక మంది కళాకారులు తమ ప్రాణాలు కోల్పోయారన్నారు.

## నెక్కొండలో ఇంటర్ ఫలితాల ప్రభంజనం

**ప్రజాపక్షం/నెక్కొండః** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని టిజిఆర్‌ఎస్, జెసి(గర్ల్స్) కళాశాల విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ర్యాంకుల ప్రభంజనం సృష్టించారు. ఎంపిసి, బైపిసి విభాగాల్లో విద్యార్థినులు అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాల ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్ళారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపిసి విభాగంలో పి హేమశ్రీ 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఎం వైష్ణవి, ఎల్ నాగశ్రీ, ఎం జనని, జి అక్షితలు 990 మార్కులతో ప్రతిభ చాటారు. బైపిసి విభాగంలో ఆర్ దేవిక 989 మార్కులు, పి భవాని 988 మార్కులు, కె అంజలి 986 మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాలు నమోదు చేశారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపిసి విభాగంలో యు తేజస్వి, లక్ష్మీ ప్రసన్న 470 మార్కులు గాను 467 మార్కులు సాధించగా, ఏ హారిక, ఓ శిరీష, కిరణ్య స్విత, చి.శ్రీజ 466 మార్కులతో మెరుగైన ప్రతిభ కనబరిచారు. బైపిసి విభాగంలో జి లాస్య 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఎం శ్రీజ, ఎండి నజీమా, వి నక్షత్రలు 434 మార్కులు, జి జనుస్రి, ఎస్ సాహిత్యలు 433 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయానికి కృషి చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఫలితాలు నెక్కొండ మండలానికి గర్వకారణమని పేర్కొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నెక్కొండః** మండలంలో యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్ జన్మదిన వేడుకలు అదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్ చేయించి ప్రవీణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని ప్రజా, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బోడ ప్రవీణ్ వంటి యువ నాయకులు పార్టీకి బలంగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మేజర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్, పట్టణ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు హాజరై ప్రవీణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/రాయపర్తిః** మండలంలోని ఏకే తండాకు చెందిన గుగులోత్ పుల్యా రజిత దంపతుల కూతురు గుగులోత్ మహేశ్వరి(చిట్టీ) ఇటీవల అనుమానాస్పదంగా మరణించగా ఆమె చిత్రపటానికి ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పూల మాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మహేశ్వరి మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించి కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు. ఆయన వెంట మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, పూస మధు, బద్దం వేణుగోపాల్‌రెడ్డి, లేతాకుల రంగారెడ్డి, మునావత్ వసుందర్ నాయక్, చందు రాము, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎన్ఐఆర్‌డి మేనేజర్

### రవీందర్ రావు, ట్రైనర్ రమేష్

**ప్రజాపక్షం/సంగెం:** మండలం గవిచర్ల గ్రామానికి చెందిన ఓఎంఎస్ సీనియర్ సీఆర్పీ, బుక్ కీపర్, మండల సోషల్ మీడియా ప్రతినిధి ఎండీ నజీమా మహబూబ్ పాషా దంపతుల కుటుంబాన్ని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ మేనేజర్ తక్కలపల్లి రవీందర్ రావు, పీఆర్పీ ఈఎంటీ ట్రైనర్ బైరి రమేష్ పరామర్శించి మనోధైర్యం కల్పించారు. నజీమా పెద్ద కుమారుడు మహమ్మద్ అశ్రుత్ (24) గత కొద్ది సంవత్సరాలుగా కండరాల బలహీనత వ్యాధితో బాధపడుతూ ఈ నెల 6న అకస్మాత్తుగా మృతి చెందాడు. ఈ విషాద వార్త తెలుసుకున్న సంగెం మండలం కాపుల కణపర్తికి చెందిన తక్కలపల్లి రవీందర్ రావు, వేలేరు ధర్మసాగర్ కు చెందిన బైరి రమేష్ లు గవిచర్ల గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. అశ్రుత్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన వారు.. చిన్న వయసులోనే కుమారుడిని కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో నజీమా కుటుంబానికి అండగా ఉంటామని, తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో ఇంటికి వచ్చి పరామర్శించి, కొండంత అండగా నిలిచిన రవీందర్ రావు, రమేష్ లకు నజీమా కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. తమకు మనోధైర్యాన్ని ఇచ్చిన వారికి జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

## రామచంద్రాపురం మార్గంలో ముళ్ల పొదల తొలగింపు




**ప్రజాపక్షం/సంగెం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండలంలో పలు అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇందులో భాగంగా సంగెం ఎస్సై వంశీకృష్ణ ఆదేశాల మేరకు గవిచర్ల నుండి రామచంద్రాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా వాహనదారులకు అడ్డుగా ఉన్న ముళ్ళ చెట్లను, పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా, సురక్షిత ప్రయాణం కోసం ఈ చర్యలు తీసుకున్నట్లు నాయకులు తెలిపారు. ఈ తొలగింపు కార్యక్రమంలో ఎస్సై వంశీకృష్ణతో పాటు రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ పులి రమేష్ గౌడ్, ఉపసర్పంచ్ ఇటికాల స్వాతి రాంబాబు స్వయంగా పర్యవేక్షించారు. అలాగే గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు దోపతి వీరేష్, చిదురాల రారాజు, కత్తి నరేష్, మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈకె బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉడుతబోయిన ప్రభాకర్ పాల్గొన్నారు. వీరితో పాటు నాయకులు నాగారబోయిన మల్లయ్య, సుదాటి రాజయ్య, దౌలత్ బాజీ, గోవర్ధన్, చిదురాల సుమన్, వేల్పుల అనిల్, కేర్ల బుచ్చయ్య, వేల్పుల కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.

## రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన జగదేవ్‌పూర్ మోడల్ పాఠశాల విద్యార్థి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో జగదేవ్‌పూర్ మోడల్ పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు. ఆదివారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో మోడల్ పాఠశాలలో 96 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ కాటా శ్లివరాజు తెలిపారు. బైపిసిలో సంకూరి శృతిక 435/440 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం సాధించారు. కానుకుంట భానుప్రియ 432/440 మార్కులు సాధించి ఐదవ స్థానం సాధించారు. అలాగే ఎంపిసిలో సామనపల్లి ప్రజ్ఞ 411/470, సుర్ణ కిర్తిక 399/470 మార్కులు సాధించారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బైపిసిలో డి. యశ్విత 946/1000, కంపేఅంజలి 899/1000, ఎంపిసిలో కలకుట్ల కావ్య 904/ 1000, కట్కూరి స్పంధన 831/1000, సిఈసిలో సాగిశెట్టి పూజ888/1000, అల్వాల వైష్ణవి884/ 1000మార్కులు సాధించడంతో ప్రిన్సిపాల్ విద్యార్థులను అభినందించారు.

## రన్ ఫర్ కాస్ట్ ఫ్రీ ఇండియా లో పాల్గొనండి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఏప్రిల్ 14న ఉదయం 6.30 గంటలకు మెదక్ పట్టణంలో జరిగే రన్ ఫర్ కాస్ట్ ఫ్రీ ఇండియా లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని డిసిపిఓ జెల్ల సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు నిజాంపేట మండల కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు రన్ ఫర్ ఫ్రీ ఇండియా పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జెల్ల సుధాకర్ మాట్లాడుతూ కుల వ్యవస్థ దేశ ప్రగతికి అడ్డుకట్టగా మారిందన్నారు. కుల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఏప్రిల్ 14న ఉదయం 6.30 గంటలకు మెదక్ పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తా వరకు రన్ ఫర్ కాస్ట్ ఫ్రీ ఇండియా ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు.కస్తూర్బా గాంధీ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, కొమ్మట బాబు, ఉషన్న, గళ్ళ మురళి, బొమ్మల మైసయ్య, టంకరి లక్ష్మ ణ్, బ్యాగరి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**ప్రజాపక్షం/ పెద్ద శంకరంపేట:** మండల పరిధిలోని జి. వెంకటపూర్ గ్రామానికి చెందిన దమ్ము విట్టల్ కుమార్తె అలాగే శ్రీరాములు కుమారుని యొక్క వివాహ వేడుకలతో పాటు చిలపల్లి గ్రామ ఆప్తులు విశ్వనాథం కుమారుని వివాహ వేడుకలకు ఆదివారం నారాయణఖేడ్ నియోజకవర్గం శాసపసభ్యులు సంజీవరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట పెద్ద శంకరంపేట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అర్ధరాత్రి జ్యువలరీ షాపులో దొంగతనానికి యత్నం

**ప్రజాపక్షం/మనోహరాబాద్:**మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలోని భవాని జ్యువలర్స్ లో శనివారం అర్ధరాత్రి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించగా షాపు యాజమాని షట్టర్ పగలగొడుతున్న శబ్దాలను గమనించి స్థానికుల సహాయంతో దొంగలను పట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఒకరు దొరకగా,మరొకరు యజమాని తలపై రాడుతో కొట్టి పారిపోయాడు. విషయం తెలుసుకున్న సిఐ రంగాకృష్ణ, ఎస్ఐ సుభాష్ గౌడ్ లు పోలీస్ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా దుండగులు మహారాష్ట్రకు చెందిన వారిగా గుర్తించారు. యజమాని అప్రమత్తంగా ఉండడంతో ఎటువంటి ఆభరణాలు చోరీకి గురి కాలేదు. గాయపడిన సురేందర్ ప్రస్తుతం మేడ్చల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. భవాని జ్యువలర్స్ యజమాని సురేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



**ప్రజాపక్షం/మద్దూరు/ ధూల్మిట్ట :** ఆపదలో నిరుపేదల కుటుంబాలకి అండగా నిలువడమే కాకుండా వారి వైద్యం కోసం అన్ని రకాలుగా భరోసా కల్పిస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరన్ కుమార్ గౌడ్ అన్నారు. ధూల్మిట్ట మండలంలోని పలు గ్రామాలకు చెందిన నిరుపేదలు పలు అనారోగ్య సమస్యలతో వైద్యానికి పెద్ద మొత్తంలో కర్చులు కావడంతో తీవ్ర ఇబ్బందికి గురౌతున్నారని స్థానిక నాయకుల అభ్యర్ధనతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్‌ను సంప్రదించగా వెంటనె స్పందించిన కిరణ్ గౌడ్ వారి గురించి ఎంపి చామల కిరణ్ కుమార్ తో పాటుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి సిఎంఆర్ఎఫ్ ద్వార, 2లక్షల రూపాయల పదివేల రూపాయలు విలువైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరన్ కుమార్ గౌడ్ ఆదివారం స్థానిక సర్పంచ్‌లతో పాటుగా నాయకులతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని అన్నారు. జనగామ నియోజకవర్గం వ్యప్తంగా ఇప్పటి వరకు సుమారుగా 10కోట్ల రూపాయల విలుపైన సిఎంఆర్ఎఫ్ మరియు ఎల్ఓసి చెక్కులను ఇస్తూ అండగా ఉన్నాని తెలిపారు. అలాగే తన తండ్రి మాజీ ఎంఎల్‌ఏ మరియు ఎంఎల్‌సి నాగపురి రాజలింగం ధూల్మిట్ట మండలకేంద్రంతో పాటుగా పరిసర ప్రాంతంతో ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని స్థానికులతో కలసి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ఇంటింటా ప్రచారం

**ప్రజాపక్షం/కొమురవెల్లి:**ప్రజా సమస్యలు తెలుసుకోని సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు.సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఆదివారం కొమురవెల్లి,అయినాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దున్నే వాడికి భూమి కావాలని పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సిపిఐదే నని అన్నారు.ఆ పోరాటంలో నాల్గున్నర వేల మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసిన గొప్ప చరిత్ర ఎర్ర జెండాకు దక్కిందని అన్నారు.ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక రెవెన్యూ డివిజన్ సాధన చేర్యాల నియోజకవర్గ పునరుద్దరణకై జేఏసిలో సిపిఐ భాగస్వాములై గత పది సంవత్సరాలుగా ఉద్యమిస్తున్నప్పటికీ నాటి నేటి పాలక వర్గ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం భాదకరమన్నారు.రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఈ ప్రాంత అధికార కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సిఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య,మండల కార్యదర్శి కుడిక్యాల బాల్ మోహన్,సహాయ కార్యదర్శి బూరుగు సత్తయ్య గౌడ్,నాయకులు నర్సింహ చారి,కనకయ్య,రజిత,సుదర్శన్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో లచ్చపేట విద్యార్థుల సత్తా



**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటిన్నట్లు ప్రిన్సిపాల్ ఎస్. బుచ్చిబాబు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో బైపిసీలో నేహా 966, వైష్ణవి 965, ఎంపిసీలో సంజయ్‌కుమార్ 966 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా ఎంపిసీలో శరణ్య 923 మార్కులు సాధించారు. సీఇసీలో వైషవి 878, శృతి 747, భావన 727 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపిసీలో శ్రీజ 464, ఉదయశ్రీ 462, కిరణ్మయి 460 మార్కులు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, అధ్యాపాక బృందం అభినందించారు. బైపిసిలో రెండో సంవత్సరంలో బానోత్ రాధిక 980 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, జెస్సికా 929, పూజిత 920. నికిత 918, ఆశ్విని 908 మార్కులు, ఎంపిసీలో హైమ 970, కావ్య 942 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో పూజిత 451, నవ్య 419 మార్కులు సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ హేమలత తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం లక్ష్మి, పద్మజ, రేణుకా, ఆస్పియా, స్వప్న, రేణుకలు ఘనంగా అభినందించారు. కస్తూర్బా గాంధీ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పల్లెటూరు నుంచి "ఇంజనీరింగ్ ఛాంపియన్లగా"



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** ఓ పల్లె గురువు ధూల్మిట్ట నుంచి రెండు తెలుగు రాష్ట్రాల గ్రామీణ ప్రాంతాలలోని పెద విద్యార్థుల బంగారు భవిషత్తు కోసం, "కెఆర్ గైడెన్స్"తో ఉచిత ఇంజనీరింగ్ విద్యను అందిస్తూ, విద్యార్థులను "ఇంజనీరింగ్ ఛాపియన్లు"గా తయారు చేస్తున్నారు. తాను పనిచేస్తున్న పాఠశాల విద్యార్థులకే కాదు, ఇతర పాఠశాల విద్యార్థులకు కూడ పాఠశాల స్థాయినుంచే ప్రోత్సహించి, కళాశాలలో ఎంపిసి విద్యార్థులు ఇంనీరింగ్ కలలను సాకారం చేసుకోవడంలో మార్గదర్శిగా నిలుస్తున్నాడు. సిద్దిపేట జిల్లా ధూల్మిట్ట గ్రామానికి చెందిన, బైరాన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కొలుపుల రాములు, 2020లో అప్పటి మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఉచితంగా ఆర్‌కె గైడెన్స్‌ను, ఎంపిసి విద్యార్థుల కలలను ఇంజనీరింగ్‌లో సాకారంచేయడానికి ప్రారంభించారు. గత ఐదు సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రలకు చెందిన వేలాది మంది ఇంటర్ విద్యార్థులకు ఇంజనీరింగ్ అడ్మిషన్లు, కౌన్సెలింగ్‌లలో టాప్ ఇంజనీరింగ్ సంస్థల్లో సీట్లు సాధిచేట్లుగా తీర్చిదిద్దారు పల్లె గురువు కొలుపుల రాములు. వేలాది మంది విద్యార్థులకు ఉచిత మార్గదర్శకత్వం వహిస్తునందుకు మాజీ మంత్రి హరీష్ రావుతో పాటుగా, మాజీ గవర్నర్ దత్తాత్రేయ ప్రశంసలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఉచిత గైడెన్స్ పొందాలనుకునే విద్యార్థులు 9908134366 నంబర్‌కు వాట్సాప్ ద్వారా సంప్రదిస్తే, కెఆర్ గైడెన్స్ గ్రూప్‌లో చేర్చబడతారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కొలుపుల రాములు తెలిపారు. రాములు సేవలను ధూల్మిట్ట మండల ఎంఈఓ మీనాంజనేయులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## ఆలయం వద్ద పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు

**ప్రజపక్షం/కౌడిపల్లి:**మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది వేలాదిమంది భక్తులు దూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు ఓడి బియ్యం నూతన వస్త్రలు సమర్పించారు. ఆలయ పూజారి శివప్ప, రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఈవో రంగారావు భక్తులకు ఎలాంటి ఇబ్బందుల తలెత్తకుండా తాగునీటితోపాటు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేయించారు. ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్ చారి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, అమర్ సింగ్, చల్లా మల్లేశం, సర్పంచ్ ధనలక్ష్మి శేఖర్, ఉప సర్పంచ్ మధుసూదన్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు తాళ్ల శ్రీకాంత్ రెడ్డి, తాళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, మాణిక్య రెడ్డి, తీగల శంకర్, సతీష్ గౌడ్, కిరణ్ గుప్తా, నాయకుడు చల్ల కుమార్, ప్రవీణ్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, ఆలయ సిబ్బంది అశోక్, రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంత ఇంటి కలను సాకారం

**ప్రజాపక్షం/జనగామ:** కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంత ఇంటి కళను పేదలు సాకారం చేసుకుంటున్నారని, తన ఏకైక లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందిన నియోజకవర్గాలలో ఒకటిగా నిలపడమే నని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం స్టేషన్‌ఘనపూర్ మండలంలోని తానేదార్‌పల్లి గ్రామంలో సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రూ.35లలక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను, ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేదార్ పల్లిలోనే మంజూరు చేసుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పైలెట్ గ్రామంగా తానేదార్ పల్లిని ఎంపిక చేసి 91 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశానని ఈ ఒక్క గ్రామంలోనే రూ.పేద ప్రజలు సొంత ఇంటి కళను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సాయంతో సాకారం చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, స్థానిక సర్పంచ్ హరిత ఇంద్రారెడ్డి, వెంకన్న, మండల పార్టి అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి, సర్పంచ్‌లు, అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.